TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 సంచిక : 103 గురువారం 11-12-2025 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజీలు: 5 వెల : 5 రూ/.

## అందరూ ఓటేయడానికి రండి

### కలెక్టర్ హనుమంతరావు సూచన

**యాదాద్రి భువనగిరి,డిసెంబర్10:** గ్రామాల్లో ప్రజలకు సేవ చేసే మంచి వ్యక్తులను ఎన్నుకోవడానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ హనుమంతరావు సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ ఓటేయడానికి రావాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దన్నారు. ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయని అన్నారు. వలిగొండ, ఆత్మకూరు మండలాల్లో ఆయన పర్యటించారు. పోలింగ్ సామగ్రి, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్?ను పరిశీలించారు. అనంతరం స్వీప్ 2025లో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండలంలోని సర్వేపల్లిలో మోడల్ పోలింగ్ బూత్ ని పరిశీలించారు. పోలింగ్ బూత్ ముందు పచ్చని మొక్కలతో ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు మంచి నీటి సదుపాయం, టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్డీవో నాగిరెడ్డి ఉన్నారు.

## జగన్ పక్కా హిందూ వ్యతిరేకి

### తిరుమల ఘటనలే ఇందుకు తార్కాణం

### తితిదే బోర్డు సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**అమరావతి,డిసెంబర్10 :** వైకాపా అధినేత జగన్ పక్కా హిందూ వ్యతిరేకి అని, తిరుమల ఘటనలే ఇందుకు తార్కాణమని, హిందువులపై జగన్‌కి ఎంత ద్వేషం ఉందో ఆయన తీరు చూస్తే అర్థమవుతుందని తితిదే బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి చోరీ కేసు విషయంలో భక్తుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామి వారి హుండీ డబ్బులు లెక్కించే క్రమంలో చోరీకి పాల్పడి .. కొన్ని వందల కోట్ల రూపాయలు సంపాదించారని, దానిని చిన్న దొంగతనంగా చూపించేందుకు జగన్ ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.వేల కోట్లు దొచుకున్న మీకు.. పరకామణి చోరీ కేసు చిన్నదిగా కనిపించడం సహజమే. జగన్, వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి.. నూటికి నూరు శాతం పరకామణి కేసులో భాగంగా ఉన్నారనేది వాస్తవం. ఒక్కసారి గతానికి వెళ్తే.. వీళ్లు కేసులను ఎలా తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేశారో అందరికీ తెలుస్తుంది.

# ఉస్మానియా, కాకతీయ విద్యార్థుల ఉద్యమాల ఆత్మస్ఫూర్తికి న్యాయం చేస్తాం

### ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం

- ఓయూ అభివృద్ధికి 1,000 కోట్లు.. మాస్టర్ ప్లాన్‌కు క్యూఆర్ కోడ్ విడుదల
- విద్యలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలకే తెలంగాణ ప్రభుత్వ కట్టుబాటు
- అంతర్జాతీయ ప్రమాణాలతో ఓయూను తిరిగి ప్రపంచ పటంపై నిలపాలన్న సీఎం సంకల్పం



**హైదరాబాద్, 10 డిసెంబర్**
ఉద్యమాల గర్వకేతనంలా నిలిచిన ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని మరోసారి తన వైభవశిఖరాలకు చేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా విద్యార్థులు, అధ్యాపకులతో సమావేశమైన ముఖ్యమంత్రి, ఉద్యమకాలంలో ఓయూ–కేయూ విద్యార్థులు ఆశించిన స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంలో విశ్వవిద్యాలయ అభివృద్ధికి 1,000 కోట్లు మంజూరు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను విడుదల చేశారు. ఓయూ అభివృద్ధి మాస్టర్ ప్లాన్, డిజైన్‌లను విద్యార్థుల సూచనల కోసం రూపొందించిన క్యూఆర్ కోడ్ రూపంలో విడుదల చేసి, విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు. 108 ఏళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం దేశంలో 7వ స్థానంలో, దక్షిణ భారతదేశంలో 3వ స్థానం దక్కించుకున్న గౌరవాన్ని గుర్తుచేసిన సీఎం, "అభిమానంతో, గౌరవంతో ఓయూకి వచ్చా. ఇదే వేదిక నుండి భవిష్యత్తు ప్రణాళికలను రచిస్తున్నాం. ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలన్న సంకల్పం నాది" అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమమే కాక, ఎన్నో సామాజిక సమస్యల పరిష్కారానికి విద్యార్థులే దారిచూపారని ఆయన అభిప్రాయపడ్డారు. "విద్య ఒక్కటే మనిషి జీవితాన్ని మార్చగలదు. ఆత్మవిశ్వాసం పెంచుతుంది. తల్లిదండ్రుల గర్వానికి కారణమవుతుంది. సమస్యలు ఎదురైనప్పటికీ నిలబడి పోరాడండి. మీలోనే రేపటి నాయకత్వం ఉంది. ప్రపంచాన్ని నడిపే శక్తి మీకు ఉందని నిరూపించండి" అని సీఎం యువతను ప్రోత్సహించారు. యూనివర్సిటీల్లో వివక్షను తొలగించేందుకు, నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్'ను చేపట్టినట్లు సీఎం తెలిపారు. "విద్యలో పెట్టే ఖర్చు భవిష్యత్తులో పెట్టుబడి. నైపుణ్యం, పరిశోధన, జ్ఞానం ఇవే భవిష్యత్తు పోటీ ప్రపంచానికి ఆయుధాలు" అని చెప్పారు. యూనివర్సిటీల్లో నియామకాల్లో రాజకీయ జోక్యానికి చోటు ఉండదని సీఎం స్పష్టం చేశారు. "పైరవీలు, జోక్యాలు అస్సలు సహించం. పిల్లల భవిష్యత్తుతో ఎవరు ఆటలాడితే వారు ఇక్కడ ఉండరు. స్వతంత్రంగా, పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోండి" అని హెచ్చరించారు. సామాజిక న్యాయం అంశాలపై మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న వర్గీకరణ సమస్యను పరిష్కరించిన రాష్ట్రం తెలంగాణేనని సీఎం పేర్కొన్నారు. బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య–ఉద్యోగ గణన పూర్తి చేసి, 2026 జనగణనలో కేంద్రం చేర్చేలా ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. "బలహీన వర్గాలు, రైతులు, మహిళలు నిండుమనసుతో ఆశీర్వదించేందుకే నేను ఇక్కడ ఉన్నా. చరిత్రలో నిలిచే కార్యాలు చేయాలన్న సంకల్పంతో పని చేస్తున్నా" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అద్దలూరి లక్ష్మణ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి.చిన్నారెడ్డి, సలహాదారులు కేశవరావు, వేమ నరేందర్ రెడ్డి, నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మి, వైస్ చాన్సలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడే తొలివిడత పంచాయితీ పోరు

### ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

- తొలి విడతలో మొత్తం 189 మండలాలు
- 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నామే ఓట్ల లెక్కింపు...ఫలితం ప్రకటన
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



**హైదరాబాద్,డిసెంబర్10:** తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించు కోబోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ పెరిగింది. తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయి. హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. గురువారం జరగనున్న తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో అబ్జర్వర్లను నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

### రామన్న చెరువు సమస్యపై

# కవిత ఆవేదన..

- కంటోన్మెంట్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలంటూ డిమాండ్
- చెరువు పొంగిపొర్లి కాలనీలు మునుగుతున్నాయని ఆందోళన
- సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని కవిత హామీ
- విలీనమే శాశ్వత పరిష్కార దారి అని జాగృతి అభిప్రాయం




**హైదరాబాద్, 10 డిసెంబర్**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయిన్‌పల్లిలో రామన్న చెరువు నీరు పొంగి పరిసర కాలనీలు మునిగిపోతున్న పరిస్థితిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యక్షంగా పరిశీలించారు. చెరువు నిర్వహణలో నిర్లక్ష్యం, సమస్య పరిష్కారంలో బాధ్యతా రాహిత్యం స్థానిక ప్రజలను ఇబ్బందుల్లోకి నెడుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.చెరువు పూర్తిగా నిండిపోవడంతో సమీప కాలనీలు నీట మునిగిపోయాయని, ప్రజలు నిత్యజీవనంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కవిత తెలిపారు. "ఈ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాం. ప్రజల భద్రతకు సంబంధించి ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా చర్యలు అవసరం" అని ఆమె అన్నారు.కంటోన్మెంట్ ప్రాంతం ప్రత్యేక పరిపాలనలో ఉండటం వల్ల సమస్యలను ఎవరూ పట్టించుకోవడంలేదని కవిత మండిపడ్డారు. "జీహెచ్ఎంసీ పరిధిలో చుట్టుపక్కల 27 మున్సిపాలిటీలను విలీనం చేశారు. కానీ కంటోన్మెంట్ మాత్రమే విలీనం కాకపోవడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. కంటోన్మెంట్ బోర్డును జీహెచ్ఎంసీలో కలిపితేనే నిధులు వచ్చి కార్పొరేటర్ పనులు చేయించగలుగుతారు" అని ఆమె స్పష్టం చేశారు. రామన్న చెరువు మరమ్మతులు, శాశ్వత పరిష్కారాల కోసం జాగృతి శాయశక్తులా కృషి చేస్తుందని కవిత హామీ ఇచ్చారు. "చెరువు పునరుద్ధరణకు, వరద ప్రమాదం లేకుండా చర్యలు తీసుకునేందుకు మేము ప్రజల పక్షాన నిలబడతాం" అని ఆమె తెలిపారు.

### ఆటో కార్మికుల కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ

# అండగా నిలుస్తుంది : కేటీఆర్

- రాజన్న సిరిసిల్లలో ఆటో డ్రైవర్ల భారీ సమూహం మధ్య కేటీఆర్ సందేశం
- కార్మిక పక్షపాతం కేసీఆర్ పాలనలోనే నిజమైందని వ్యాఖ్య
- ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు వరకు పోరాటం కొనసాగుతుందన్న హెచ్చరిక



**రాజన్న సిరిసిల్ల,డిసెంబర్ 10**
రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా బాండ్లను పంపిణీ చేసే ఆత్మీయ భరోసా కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో ఆటో డ్రైవర్లు హాజరైన ఈ కార్యక్రమంలో, ఆటోడ్రైవర్ సమాజం కోసం బీఆర్ఎస్ కట్టుబాటు కొనసాగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "ఉద్యమకాలంలో కేసీఆర్ దీక్ష సమయంలో ముందుండి పోరాడిన వర్గాలలో ఆటో డ్రైవర్లు ముఖ్యులు. కార్మిక పక్షపాతి నాయకుడు కేసీఆర్ రైతులకు, గీతన్నలకు, నేతన్నలకు బీమా ఇచ్చిన నాయకుడు. ఆయన చేసిన సంక్షేమాన్ని ఇప్పటికీ ప్రజలు గుర్తుంచుకుంటున్నారు" అని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన కేటీఆర్, "రెండేళ్లలో మార్పు మార్పు అంటూ ఎలా మోసం చేస్తారో అందరికీ అర్థమైంది. రాహుల్ గాంధీ మష్రత్ అలీ ఆటోలో ఎక్కి ఇచ్చిన హామీలు ఏమైయ్యాయో చూడండి అలీ ఈ రోజుకి రెండు ఆటోలు అమ్ముకుని కిరాయి ఆటో నడుపుతున్నాడు" అని వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ విషయంలో కూడా ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసిందని, దేవుళ్లపై అబద్ధపు ఒట్లు పెడుతున్నారని విమర్శించారు. ఆటో డ్రైవర్లకు ముఖ్యమైన సంక్షేమం నిర్లక్ష్యం చెయ్యబడుతోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "420 హామీలు ఇచ్చి అందరినీ మోసం చేశారు. నెలకు వెయ్యి రూపాయల చొప్పున రెండు సంవత్సరాల కాలంలో ఆటో డ్రైవర్లకు ?1560 కోట్లు బకాయి ఉందని" ఆయన పేర్కొన్నారు. జిల్లా లోని అన్నిరకాల వాహనాల డ్రైవర్లకు సంక్రాంతి వరకు బీమా కల్పిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును అసెంబ్లీ సమావేశాల వరకు ఏర్పాటు చేయకపోతే, హైదరాబాద్‌లో మహాధర్నా చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు. "కాంగ్రెస్ ఊరికే ఏమీ ఇవ్వదు గల్లా పట్టి అడిగితేనే ఇస్తుంది" అని సెటైర్ వేశారు. ఆత్మహత్యకు పాల్పడిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ?10 లక్షల నష్టపరిహారం అందించాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్ల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని, వారి సంక్షేమం కోసం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# ఎన్డీఏ ఎంపిలకు నేడు మోడీ విందు

### ఉభయ సభల్లో వ్యూహంపై చర్చించే అవకాశం



**న్యూఢిల్లీ,డిసెంబర్10:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్డీయే భాగస్వామ్య పార్టీల ఎంపీలకు తన నివాసంలో ప్రత్యేక విందు ఇవ్వనున్నారు. గురువారం సాయంత్రం 6.30 గంటలకు ఈ విందు సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున ఉభయసభల్లో పరస్పర సహకారం, భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయాన్ని పటిష్ఠం చేయడంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. ఎన్డీయే విస్తృత ఎజెండా, ప్రస్తుత సమావేశాల్లో ప్రభుత్వ ఎజెండాపై ప్రధాని ఈ సమావేశంలో ఎంపీలతో ప్రస్తావిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ అంశం కూడా విందు సమావేశంలో ప్రస్తావనకు రావచ్చని తెలుస్తోంది. సీనియర్ మంత్రులు, ఎ÷–లోర్ లీడర్లు, భాగస్వామ్య పార్టీల ఎంపీలు ఈ విందులో పాల్గొంటారు. పశ్చిమబెంగాల్, తమిళనాడు, అసోంలో త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాల కోసం అనుసరించాల్సి వ్యూహంపై కూడా ఎన్డీయే భాగస్వాములతో చర్చించే అవకాశం ఉందని అంటున్నారు. శ్చిమబెంగాల్‌లో ఇప్పటికే పార్టీ సంస్థాగత కార్యక్రమాలను బీజేపీ ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా డిసెంబర్ 20న పశ్చిమబెంగాల్‌లో ప్రధాని పర్యటిస్తారని, నడియా జిల్లాలో పబ్లిక్ ప్రోగ్రాంలో పాల్గొంటారని తెలుస్తోంది. ఈ సందర్భంగా బీజేపీ బెంగాల్ నాయకత్వంతో వ్యూహాత్మక సమావేశాలను కూడా మోదీ నిర్వహించనున్నారు. సంస్థాగత సన్నద్ధతను సమీక్షించనున్నారు. వచ్చే ఏడాది జనవరిలో పశ్చిమబెంగాల్‌లో నాలుగు నుంచి ఆరు పరివర్తన్ యాత్రలు నిర్వహించేందుకు కూడా బీజేపీ సన్నాహాలు చేస్తోంది. మోదీ స్వయంగా ఒక యాత్రలో పాల్గొంటారు.

# రాహుల్ గాంధీ జర్మనీ పర్యటన

- బిజెపి విమర్శలపై ప్రియాంక ఎద్దేవా
- మోడీ సగం పనిదినాలు విదేశాల్లోనే అంటూ విమర్శలు



**న్యూఢిల్లీ,డిసెంబర్10:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగుతుండగా.. రాహుల్ విదేశీ పర్యటనపై బిజెపి నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. రాహుల్ ఈజ్ ఎల్ఓపి అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ పేరుతో కామెంట్లు చేస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై ప్రియాంక గాంధీ స్పందించారు. దేశ ప్రధాని మోడీ సగం పనిదినాలు దేశం బయటే గడుపుతున్నారని బిజెపి నేతలకు కౌంటర్ ఇచ్చారు.డిసెంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాహుల్ గాంధీ జర్మనీలో భారతీయులతో భేటీకానున్నారు. ఈ పర్యటనలో ఆయన జర్మనీ మంత్రుల్ని కూడా కలవనున్నారు. రాహుల్ ఈజ్ ఎల్వోపీ అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ అని బీజేపీ పేర్కొన్నది. విదేశీ నాయకుడు తన నచ్చిన అంశాన్ని చేస్తున్నారని, విదేశీ టూరుకు వెళు_న్నారని, శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 19వ తేదీ వరకు ఉన్నాయని, కానీ రాహుల్ గాంధీ మాత్రం డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీకి వెళ్తున్నట్లు బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల సమయంలోనూ రాహుల్ విదేశాల్లో ఉన్నారని, జంగిల్ సఫారీ చేసినట్లు ఆరోపించారు.÷ాహుల్ గాంధీ పర్యటనపై అనేక విమర్శలు వస్తున్న సమయంలో.. ప్రియాంకా గాంధీ స్పందించారు. దేశం బయటే తన సగం దినాలను ప్రధాని మోదీ గడిపేస్తున్నారని, మరి ప్రతిపక్ష నేతపై ఎందుకు ప్రశ్నలు వేస్తున్నారని ప్రియాంకా కౌంటర్ ఇచ్చారు. జర్మనీ టూరులో రాహుల్ గాంధీతో, కాంగ్రెస్ సీనియర్ నేత శ్యామ్ పిట్రోడా కూడా వెళ్తున్నారని బల్విందర్ సింగ్ తెలిపారు.

# ప్రశ్నించే గొంతు పై ఛాలెంజ్

- అతను తినడు ఇంకొకరిని తిననియ్యాడు
- ప్రశ్నించే తత్త్వం ఉన్న నాయకులే కావాలి
- గ్రామ ప్రజల ముద్దుబిడ్డ ఎప్పుడు గెలుస్తూనే ఉంటాడు
- అన్ని పార్టీల చూపు అతని వైపే




**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 10,** చట్టసభల్లో ప్రశ్నించే తత్వం లేకపోతే చెవిటి మూగ అంధత్వం ఉన్నట్టేనని ఓటర్ల మనోగతం అని మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు చర్చించుకుంటు న్నారు. ప్రశ్నించే గొంతును నొక్కాలని ఓ పార్టీ ప్రయత్నిస్తుందని అతను గెలిస్తే అతను తినడు మనల్ని తిననీయడు అని అనుకోవటం గమనార్హం అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ ప్రశ్నించే గొంతు నొక్కేందుకు ఎన్నో శక్తులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అతను ఒక్కడు ఓడిపోతే గ్రామపంచాయతీలో ఎదురు మాట్లాడేవాళ్లు ఉండరని ఆ పార్టీ నాయకుల మనోగతం అని ఓటర్లు అంటున్నారు. ఆ వార్డులో ఓ పార్టీకి తరుపున నిలబడ్డ వార్డు మెంబర్ని ఓడిస్తే వారికి మంచి పదవి కట్టబెడతామని ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం, ,,జగమెరిగిన బ్రాహ్మణుడికి జంజమేల,, అతను ప్రజల మనసు గెలిచిన నాయకుడు ఆ నాయకుడు వార్డులో తిరుగుతుంటే బ్రహ్మరథం పడుతుంటారు, అలాంటి నాయకుడిని ఓడ గొట్టటం సాధ్యమా అని ఓటర్లు చర్చించు కుంటున్నారు. ప్రశ్నించే గొంతుకను విచ్ఛిన్నం చేయటానికి శతవిధాల కుయుక్తులను ప్రదర్శించు చున్నారని గ్రామ ప్రజలు చర్చించు కుంటున్నారు. జరుగుతున్న ఈ తతంగం మొత్తాన్ని ప్రజలు గమనిస్తూ ఉన్నారు. ఒక్కడిని ఒక వార్డులో నిలబడ్డ మెంబర్ని ఓడించేందుకు రకరకాల ప్రయోగాలు ఓటర్ల మీద ప్రదర్శిస్తున్నారని ఆ వార్డుల్లోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. గ్రామ ప్రజల ముద్దుబిడ్డ అతను ఎక్కడ నిలబడ్డ బంపర్ మెజార్టీతో గెలుస్తాడు అని వార్డులోని ప్రజలు చిన్న, పెద్ద, ఓటు ఉన్న వాళ్ళు లేని వాళ్ళు చర్చించుకోవడంతో ప్రజల మనోగతం, ఓటర్లు కూడా మా వార్డులో అతనే ఉండాలి అని అనటం ప్రజల నిర్ణయాత్మకమైన నిర్ణయం తీసుకోవడం అతని నైజం అని అంటున్నారు. అవార్డులో ఉన్న ప్రజలకు అతను ఒక సైనికుడు లాగా పని చేస్తాడు ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా ఏ ఆపద వచ్చినా క్షణాల మీద వాలిపోతాడు అతను లేనప్పుడు తన అనుచరులను పంపించటం అతని ఆత్మీయతకు నిదర్శనమని వార్డులోని ప్రజలు అంటున్నారు, ఏది ఏమైనాప్పటికీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆశీస్సులు అతనిపై మెండుగా ఉన్నాయని అతనిని ఎవరూ కూడా ఓడించలేరని కదిలించలేరని, ఓటర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు,

# హైదరాబాద్‌లో గ్రీన్ రవాణాకు పెద్ద అడుగు

- 65 కొత్త ఎలక్ట్రిక్ మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రారంభించిన ప్రభుత్వం
- కాలుష్య రహిత, నిశ్శబ్ద నగర కోసం ఎలక్ట్రిక్ బస్సుల సేవలు
- తెలంగాణలో ఇప్పటికే 810 ఎలక్ట్రిక్ బస్సులు రోడ్లపై
- గ్రేటర్ హైదరాబాద్‌లో 2,800 ఎలక్ట్రిక్ బస్సుల లక్ష్యంతో ముందుకు సాగుతున్న ప్రభుత్వం






**హైదరాబాద్, 10 డిసెంబర్** హైదరాబాద్ నగరాన్ని పర్యావరణానికి అనుకూలమైన మెట్రోపాలిటన్‌గా తీర్చిదిద్దడంలో భాగంగా, రాణిగంజ్ డిపో నుంచి 65 కొత్త మెట్రో ఎక్స్‌ప్రెస్ ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం ప్రారంభించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీజీఎస్ ఆర్టీసీ ఎండీ నాగి రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీలత సమక్షంలో ఈ బస్సులకు ఫ్లాగ్ ఆఫ్ చేశారు. ఆధునిక సాంకేతికతతో కూడిన ఈ జీరో-ఎమిషన్, ఎయిర్‌కండీషన్డ్ ఎలక్ట్రిక్ బస్సులు నగరంలో కార్బన్ ఉద్గారాలను తగ్గించడమే కాకుండా ప్రయాణికులకు మరింత సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించనున్నాయి. ఈ కొత్త బస్సులు సేవలోకి రావడంతో, ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా టీజీఎస్‌ఆర్టీసీ నిర్వహిస్తున్న ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య 810కి చేరింది. పర్యావరణహిత రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా గ్రేటర్ హైదరాబాద్‌లో మొత్తం 2,800 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలని టీజీఎస్‌ఆర్టీసీ లక్ష్యంగా పెట్టుకుంది. నగర రవాణ? రంగాన్ని పూర్తిగా పచ్చదనంతో నింపే దిశగా ఇది కీలక అడుగుగా అధికారులు పేర్కొన్నారు. ప్రజలకు కాలుష్య రహిత నగరాన్ని అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం తగ్గించడంలో ఎలక్ట్రిక్ బస్సులు కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు. పర్యావరణహిత రవాణా విధానాలను ప్రజలందరూ ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన, పచ్చదనంతో నిండిన మెట్రో నగరంగా నిలబెట్టడమే ప్రభుత్వ ధ్యేయమని అధికారులు పేర్కొన్నారు. గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ వైపు ఈ పెద్ద అడుగు నగర భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.



# రెండు ఏళ్లలో రూ.1,685.79 కోట్ల వైద్య సహాయం

- ప్రజల ప్రాణ రక్షణలో తెలంగాణ సీఎంఆర్‌ఎఫ్ వైతాళ్యం
- ప్రతి సంవత్సరం సగటున రూ.850 కోట్లు.. గత దశాబ్దపు ఖర్చుతో పోలిస్తే ద్విగుణీకరణ
- 3.76 లక్షల మందికి రీయింబర్స్‌మెంట్, 27,421 మందికి లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా ఉచిత చికిత్స
- ఆరోగ్యశ్రీతో పాటు అదనపు భరోసాగా సీఎంఆర్‌ఎఫ్



**హైదరాబాద్, 10 డిసెంబర్** పేద,మధ్యతరగతి కుటుంబాలకు వైద్య సహాయాన్ని మరింత విస్తరించాలన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం ఫలితంగా, గత రెండు సంవత్సరాల్లో సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) చరిత్రలోనే అత్యధికంగా ?1,685.79 కోట్లను వైద్య సహాయంగా మంజూరు చేసింది. 2023 డిసెంబర్ 7 నుండి 2025 డిసెంబర్ 6 వరకు ఈ వినూత్న రికార్డు నమోదైంది.గతంలో 2014-2024 మధ్య సీఎంఆర్‌ఎఫ్ వార్షిక సగటు ఖర్చు 450 కోట్లుగా ఉండగా, ప్రస్తుతం అది సుమారు ?850 కోట్లకు పెరగడం ప్రభుత్వ ప్రజాప్రాధాన్యతను ప్రతిబింబిస్తోంది. దీనివల్ల అత్యవసర వైద్య సహాయం కావాల్సిన వేలాది కుటుంబాలు అనూహ్యంగా లబ్ధి పొందాయి. రెండు సంవత్సరాల్లో విడుదలైన మొత్తం నిధుల్లో, 1,152.10 కోట్లు వైద్య రీయింబర్స్‌మెంట్ రూపంలో 3,76,373 మంది రోగులకు అందించబడింది. అదనంగా, తీవ్రమైన, అత్యవసర వైద్య చికిత్స అవసరమైన 27,421 మందికి లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించేందుకు 533.69 కోట్లు కేటాయించారు.ఆరోగ్యశ్రీ పథకంతో పాటు సీఎంఆర్‌ఎఫ్ అదనపు భరోసా వలె పనిచేస్తూ, పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రాణాలను రక్షించేందుకు ప్రభుత్వ ఆరోగ్య విభాగం చేస్తున్న కృషిలో సీఎంఆర్‌ఎఫ్ కీలక ఆయుధంగా మారిందని సమీక్షలో వెల్లడైంది. తెలంగాణ రైజింగ్ 2047 దిశగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ-ఆరోగ్య కార్యక్రమాల్లో ఇది మరో కీలక ముందడుగు అని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

# మత్తు ఇంజెక్షన్ల వ్యవహారంలో పురోగతి

## ప్రైవేట్ డాక్టర్ల మత్తు వ్యాపారం గుర్తింపు

**హైదరాబాద్,డిసెంబర్10:** హైదరాబాద్ నగర పరిధిలోని చాంద్రాయణగుట్ట పరిధిలో మత్తు ఇంజెక్షన్ల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. మత్తుకోసం అనస్తీషియా తీసుకుని ఇద్దరు డ్రైవర్లు మృతిచెందడంతో పోలీసులు విచారణ చేపట్టి ఇద్దరు డాక్టర్లను అరెస్ట్ చేశారు. రోగులకు ఇవ్వాల్సిన డోసు కంటే ఎక్కువ మోతాదులో మత్తు ఇచ్చినందువల్లే వారు మృతిచెందినట్టు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఇద్దరు ఆటోడ్రైవర్లు ఆటోలనే కుప్పకూలి మరణించడంతో.. ఈ వ్యవహారంపై పోలీసులు లోతుగా విశ్లేషించి కీలక విషయాలను వెలుగులోకి తెచ్చారు. ఇంజెక్షన్లు ఎక్కడి నుంచి వస్తున్నాయనే అంశంపై పలు ఆధారాలు సేకరించారు. రోగులకు చికిత్స చేసేందుకు వాడాల్సిన మత్తు ఇంజెక్షన్లను ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ జైపాల్ రెడ్డి బహిరంగ మార్కెట్లో అక్రమంగా అమ్ముతున్నాడు. అతడి వద్ద నుంచి ఈ ప్రమాదకర ఇంజెక్షన్లు బయటకు వెళ్లినట్టు పోలీసులు నిర్ధారించారు. ఈ వ్యవహారంలో మరో ఆసుపత్రికి చెందిన ఇంకో వైద్యుడి పాత్ర కూడా ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. ఇరువురూ కలిసి అక్రమంగా అనస్తీషియా ఇంజెక్షన్లు విక్రయిస్తున్నట్టు గుర్తించిన పోలీసులు.. ఇద్దరినీ అరెస్ట్ చేశారు. ఆసుపత్రుల్లో నిల్వ ఉన్న ఔషధాలను దారిమళ్లించి.. మత్తుకు అలవాటుపడిన వారికి అమ్ముతూ వ్యాపారం సాగిస్తున్నారని తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో శస్త్రచికిత్సల సమయంలో మాత్రమే వినియోగించాల్సిన ఇంజెక్షన్లను ఇలా బహిరంగంగా అమ్మడంతోనే దుర్ఘటన జరిగిందని భావిస్తున్నారు పోలీసులు.

# కేంద్ర సమచార, కేంద్ర విజిలెన్స్ కమిషన్ నియామకం

## ప్రభుత్వ ప్రతిపాదనలను విభేదించిన రాహుల్

**న్యూఢిల్లీ,డిసెంబర్10:** కేంద్ర సమచార కమిషన్, కేంద్ర విజిలెన్స్ కమిషన్ వంటి పారదర్శక సంస్థలకు కీలక నియామకాలు ఖరారు చేయడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యం లోని ప్యానల్ బుధవారం నాడు నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశం ముగిసింది. ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో పాటు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు. సుమారు 88 నిమిషాల పాటు సమావేశం జరిగింది. రాహుల్ గాంధీ పీఎంఓ కార్యాలయానికి ఒంటిగంట సమయానికి చేరుకున్నారు. 1.07 నిమిషాలకు సమావేశం ప్రారంభమైంది. సమావేశానం తరం అత్యున్నత పదవులకు మోదీ ప్రతిపాదించిన పేర్లతో విభేదిస్తున్నట్టు రాహుల్ పేర్కొంటూ లిఖితపూర్వకంగా తన అసమ్మతి నోట్‌ను అందజేశారు. కాగా, ప్రస్తుతం సీఐసీలో ప్రధాన సమాచార కమిషనర్‌తో పాటు 8 కమిషనర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 30,838 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి ముందు సీఐసీగా ఉన్న హీరాలాల్ సామరియా 65 ఏళ్లు పూర్తికావడంతో గత సెప్టెంబర్ 13న పదవీ విరమణ చేశారు. 2023 నవంబర్ 6న ఆయన సీఐసీగా నియమితులయ్యారు. కాగా, మే 21న సీఐసీ పోస్టుకోసం అడ్వర్‌టైజ్‌మెంట్ ఇవ్వడంతో 83 అప్లికేషన్లు వచ్చినట్టు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ అధికారులు తెలిపారు. సీఐసీలోని సమాచార కమిషనర్ ఖాళీలకు 161 అప్లికేషన్లు అందినట్టు ప్రభుత్వం తెలిపింది. నిబంధనల ప్రకారం, సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 12(3) కింద చీఫ్ ఇన్‌ఫర్మేషన్ కమిషనర్ నియామకాలకు పేర్లను ప్రధాని సారథ్యంలోని కమిటీ ఎంపిక చేసి తమ సిఫార్సులను రాష్ట్రపతికి పంపుతుంది. రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత నియామక ఉత్తర్వులు జారీ అవుతాయి.

# ఇండిగో సంక్షోభానికి కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత

## కేరళ సిపిఎం ఎంపి రహీమ్ విమర్శలు

**న్యూఢిల్లీ,డిసెంబర్10:** ఇండిగో సంక్షోభానికి కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యతని సిపిఐ(ఎం) ఎంపి ఎ.ఎ.రహీమ్ పేర్కొన్నారు. నియంత్రణ లేని ప్రయివేటీకరణ మరియు నిబంధనల సడలింపుల ప్రత్యక్ష పలితమే ఈ సంక్షోభమని అన్నారు. ఇది భారతదేశ విమాన యాన రంగాన్ని ద్విధాధిపత్యంగా మార్చిందని అన్నారు. విమాన యాన సంస్థకు అనుగుణంగా డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డిటిఎల్) నిబంధనలను నీరుగార్చవద్దని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రాజ్యసభలో జీరో అవర్ సందర్భంగా ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ఈ సంక్షోభానికి ఇండిగో ఒక్కటే కారణం కాదని అన్నారు.'ఈ భారీ సంక్షోభం వెనుక ఉన్న ఏకైకక దోషి కేంద్ర ప్రభుత్వం. ఇది ప్రభుత్వ నయాఉదారవాద ఆర్థికవిధనాలు, ప్రైవేటీకరణ మరియు భారతవిమానయాన రంగంపై నియంత్రణ సడలింపుల ప్రత్యక్ష ఫలితం' అని అన్నారు. మార్కెట్ కేంద్రీకరణను సూచిస్తూ.. ఇండిగో ప్రస్తుతం అన్ని విమాన సర్వీసుల్లో 65.6శాతం నిర్వహిస్తుండగా, ఎయిర్ ఇండియా 25.7శాతం నిర్వహిస్తోందని కేరళ ఎంపి అన్నారు. భారతీయ విమానయాన రంగంలో 90శాతం కంటే ఎక్కువ ఇండిగో మరియు టాటా అనే ఈ ఇద్దరు బాస్‌లచే నియంత్రించబడుతున్నాయని అన్నారు. ఎయిరిండియా ప్రైవేటీకరణ విమానయాన సంస్థను మారుస్తుందన్న కేంద్ర ప్రభుత్వ హామీని ఆయన తోసిపుచ్చారు. భద్రత, సేవల నాణ్యత మరియు విమానాల నాణ్యత పరంగా, పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ప్రభుత్వం రంగం పనికిరానిదని, ప్రైవేట్ సంస్థలు అద్భుతాలు సృష్టించగలవని మోడీ ప్రభుత్వం ఒక అపోహను సృష్టించిందని అన్నారు.

# ఆదరించి అభిమానించి ఉంగరం గుర్తుపై ఓటెయ్యండి

- మీరు వేసే ఓటు తో ఐదు సంవత్సరాలు సేవ చేస్తా,
- గ్రామా అభివృద్ధి చేసి చూపిస్తా సౌకర్యాలు కల్పిస్తా,
- ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమాలు ప్రజలకే అందిస్తా,
- టిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కందుల సుభద్రా దరగయ్య,




మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 10,** టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కందుల సుభద్ర దర్గయ్య ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా అయ్యగారి పల్లి గ్రామ ప్రజలను వేడుకుంటున్న, బుధవారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో తొవ్వ ప్రతినిధితో అమే మాట్లాడుతూ ఆదరించండి అభిమానించండి ఉంగరం గుర్తుపై ఓటు వేయండి మీరు వేసే ఒక్క ఓటుతో నేను గెలిచి మీకు ఐదు సంవత్సరాలు సేవ చేయగలుగుతా అని ఆమె ఘంటాపరంగా చెబున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం కాంగ్రెస్ ది సర్పంచ్ టిఆర్ఎస్ అని ప్రజలు అనుకునేరు అలా కాదు సర్పంచి ఎవరు ఉన్నా ప్రతిపక్షం ఉన్న పాలకపక్ష వాళ్ళు ఉన్న వచ్చే సంక్షేమ పథకాలు ఆగవు, సర్పంచి దగ్గరకు వచ్చిన తర్వాతనే సర్పంచ్ సంతకం పెడితేనే ఆ సంక్షేమ పథకాలకు అర్హులవుతారు అని ఆమె అన్నారు, అందుకే ఉంగరం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి సర్పంచ్ అభ్యర్థిగా సర్పంచ్ సీట్లో కూర్చోబెడతారని అయ్యగారి పల్లి గ్రామ ప్రజలను వేడుకుంటున్న, డోర్నకల్ టైగర్ మాజీ మంత్రి డి.ఎస్ రెడ్యా నాయక్, జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బజ్జూరి ఉమా, మాజీ సర్పంచ్ బజ్జూరి జోష్ణ వెంకటరెడ్డి, ల సలహాలతో సూచనలతో గ్రామాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తానని అన్నారు, గ్రామానికి కావలసిన మౌలిక సదుపాయాలు విద్యుత్తు దీపాలు, మంచినీళ్లు, వీధులు పరిశుభ్రత, సైడు కాలువల్లో చెత్త లేకుండా మురికి లేకుండా చేయడం, నిత్యం గ్రామ పరిశీలన చేయడం, దోమల మందు పిచికారి చేయించడం, వీధుల వెంట పిచ్చి మొక్కలు తుమ్మ మొక్కలు లేకుండా చేయడం, బోరింగ్ పంపులు బాగు చేయడం, ఇలాంటి మౌలిక సదుపాయాలు



ఏర్పాటు చేయడంలో వెనకడుగు వేయనని గ్రామ ప్రజలకు మాట ఇస్తున్న అని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్లు ద్వారా పనులను చక్కబెడతానని ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు చేస్తానని ఆదరించి అభి మానించి గెలిపించండి మీ బిడ్డగా మీకు ప్రతిక్షణం తోడుగా ఉంటానని అన్నా రు. ఈ ఎన్నికల్లో నా వెంట నడిచే ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుంటానని వారికి ఎలా సేవ చేయాలో నాకు తెలుసు వారిని ఎన్నటికీ మర్చిపోను అని అన్నారు.

# ఇన్సూరెన్స్ అనేది ప్రతి ఒక్కరికి అవసరం

**టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని**





తోవ్వ కొత్తగూడెం, డిసెంబర్ 10

ప్రస్తుత కాలంలో ఇన్సూరెన్స్ అనేది ప్రతీ ఒక్కరికి అవసరమేనని, ఇన్సూరెన్స్ చేయించడం ద్వారా భవిష్యత్తులో జరిగే పరిణామాల వల్ల కుటుంబానికి ఆర్థిక భరోసా కలుగుతుందని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. ఝాన్సీరాణి ఫైనాన్సియల్ సర్వీసెస్ సీఈవో, టాటా ఏఐఏ సీనియర్ బిజినెస్ అసోసియేట్ పి. కమలారాణి ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ నందు ఏర్పాటు చేసిన టాటా ఏఐఏ కార్యాలయాన్ని బుధవారం ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇన్సూరెన్స్ రంగంలో టాటా కంపెనీ ప్రతీ ఒక్కరి నమ్మకాన్ని కలిగి ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు జీవిత భీమా చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇన్సూరెన్స్ రంగానికి మంచి భవిష్యత్తు ఉందని, నిరుద్యోగ యువత కూడా ఇన్సూరెన్స్ రంగంలో చేరి అభివద్ధి చెందవచ్చునన్నారు.

భీమా అనేది జీవితానికి భీమా కల్పిస్తుందన్నారు. ఇటీవల వివిధ కారణాలతో మరణించి, టాటా కంపెనీలో ఇన్సూరెన్స్ చేయించిన వారి కుటుంబాలకు రూ. కోటి పరిహారం చెల్లించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇన్సూరెన్స్%ా% ద్వారా వచ్చిన డబ్బుల వల్ల ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగిందన్నారు. కుటుంబంలో ఇంటి పెద్దదిక్కుతోపాటు ఇతరులకు కూడా అవకాశం ఉన్న మేరకు ఇన్సూరెన్స్ చేయించుకోవడం మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్పాషా, టాటా ఏఐఏ సీనియర్ పార్ట్నర్స్ ఎస్. ముకుందరావు, పి. రాంగోపి, కొత్తగూడెం బ్రాంచి మేనేజర్ జక్కుల సతీష్, అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ వెంకటేష్ రాహుల్, లీడర్స్ నాగచందర్, గాయత్రి, దేవ్సింగ్, అడ్వైజర్స్ సామ్రాజ్యం,రాకేష్ కాంత్..దేవరాజ్, పి.ప్రసాద్, రామారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**పర్యావరణాన్ని కాపాడండి...:**

**నైనిక రజువా**

మనిషికి ఇన్సూరెన్స్తోపాటు ప్రాణవాయువు కూడా చాలా అవసరమని ప్రకతి ప్రేమికురాలు, హరితదీక్షాపరురాలు నైనిక రజువా అన్నారు. టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కార్యాలయం ప్రారంభం సందర్భంగా ముఖ్య అతిధులుగా హాజరైన వారికి మొక్కలను పంచి పెట్టారు..




## కుటుంబ దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించిన

## ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట ప్రిన్సిపల్ దివ్వేల మోహన్ దాస్

**నర్సంపేట, డిసెంబర్ 10, తొవ్వ స్వాగతం ప్రతినిధి:** ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులు 2025-2026 బ్యాచ్ మహేశ్వరం గ్రామాన్ని "కుటుంబ దత్తత కార్యక్రమం ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ దాస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూవైద్యవిద్యార్థులకు ఇదొక మంచి సువర్ణ అవకాశం గా వివరించడం జరిగింది ప్రజల యొక్కఆరోగ్య పరిస్థితివారి యొక్కపరిసరాలు ఇతర వివరాలను సేకరించి రాబోయేనాలుగున్నం సంవత్సరాలలో వారి యొక్క ఆరోగ్య స్థాయిని మెరుగుపరిచేలా చర్యలుతీసుకోవాలనివివరించడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి ఐదు కుటుంబాలను దత్తత తీసుకొని వారి వ్యక్తిగత వివరాలు వారి ఆరోగ్య పరిస్థితి ఏ స్థాయిలో ఉన్నది తెలుసుకొని రాబోయే రోజుల్లో వారి యొక్క పరిసరాలు, ఆరోగ్యపరిస్థితి మెరుగుపరుచుకునేలాచేయడమేఈ"కు టుంబ దత్తత కార్యక్రమం" యొక్క ముఖ్య ఉద్దేశం అని వివరించడం జరిగింది.ఈ సమావే శాన్ని ఉద్దేశించి డాక్టర్ సుజాత అసోసియేట్ ప్రొఫెసర్ గారు మాట్లాడుతూ వైద్య విద్యార్థులు ఈ నాలుగున్నర సంవత్స రాలు వారితో ఒక కుటు ంబ సభ్యు లుగా మారి వారి యొక్క జీవన విధా నా లు ఆరోగ్యని మెరుగు పరుచుకునేలా సహక రించాల్సి ందిగా కోరారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్. సుచరి త, మహేం దర్ రెడ్డి, విజయ కుమార్, పద్మజ, అశోక్,పంచాయతీ సెక్రెటరీ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.










## గ్రామ పంచాయితీల అభివృద్ధి కేవలం కేంద్ర

## ప్రభుత్వంతోనే సాధ్యం : రాణా ప్రతాప్ రెడ్డి



**నల్లబెల్లి, డిసెంబర్ 10, తొవ్వ స్వాగతం ప్రతినిధి:** నర్సంపేటనియోజకవర్గం,నల్లబెల్లి మండలం, ఆసరవెల్లి గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ బలపర్చిన ఆసరవెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బానోతు వీరన్న గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .ప్రచారంలో భాగంగా రాణా ప్రతాప్ రెడ్డి భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటికి వెళ్ళి ప్రజలతో ముచ్చటించి గ్రామ పంచాయతీ లో ఉన్న సమస్యలను తెలుసుకొని, బీజేపీ బలపర్చిన అభ్యర్థిని గెలిపిస్తే సమస్యలను పరిష్కారం చేస్తాం అని హామీ ఇచ్చారు. ఆసరవెల్లి గ్రామ పంచాయతీ భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థిగా చదువు కున్న యువకునికి అవకాశం కల్పించామని కావున యువత ఆలోచించి ఓటువేయాలని తెలియచేశారుమీరు ఆలోచించి గ్రామ అభివృద్ధి కోసం ఆసరవెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బానోతు వీరన్న కత్తెర గుర్తు మీద ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలియచేసారు.

## సిపిఐ,సీపీఎం పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ

## అభ్యర్థి మూడ్ అమలను గెలిపించండి

- బ్యాట్ గుర్తుకు ఓటు వెయ్యండి. - పనిచేసే వారికి పట్టం కట్టండి..

- అభివృద్ధికి దోహదపడండి.. - ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**బయ్యారం,తోవ్వ,డిసెంబర్ 10.** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టి రెండు సంవత్స రాల ప్రజాపాలన దిగ్విజయంగా ముగించుకుని స్థానిక సంస్థల బలోపేతానికి ఎన్నికలు నిర్వహి స్తున్న ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో ప్రతి గ్రామానికి జరిగిన అభివృద్ధి, అర్హులైన పేదలకు లబ్ది దృష్టిలో పెట్టుకుని అభివృద్ధిలో దూసుకు పోతున్న సిపిఐ,సీపీఎం పార్టీలు బలపరిచిన నేను నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మూడ్ అమల బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రజలకు పిలుపునిచ్చారు.ఇతరుల కూడా కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని ఓటర్లను అయోమ యానికి గురిచేస్తున్నారు వారిని ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు నమ్మొద్దన్నారు. బుధవారం జగ్గుతండ పంచాయతీ పరిధిలో పర్యటించిన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మూడ్ అమలకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో గ్రామల్లో ప్రజలు డప్పుచప్పుళ్లతో బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే మూడు ఏళ్లే కాదు మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుం దని, కాంగ్రెస్ పార్టీ బలవర్చిన సర్పంచ్, వార్డు మెంబెరులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మరింత ఉత్సాహంతో పనిచేస్తా మని ఆయన ప్రజలకు పిలుపుని చ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా నిధులు,రుణమాఫీ,ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపులాంటి పథకాలు ప్రజలకు అందజేసా మని, ప్రజలకు అందుతున్నాయని ఆయన అన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి, సూరం సుధాకర్ రెడ్డి,అంగిరేకుల నాగేశ్వరావు,మండ రాజయ్య,సారిక శ్రీను,నాదెండ్ల పద్మ, తమ్మిశెట్టి వెంకటపతి, మాజీ సర్పంచులు కవిత, రమేష్, మండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తొలివిడత పంచాయితీకి భారీ బందోబస్తు

**రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,డిసెంబర్10 :** తెలంగాణలో గురువారం జరిగే మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్రెడ్డి తెలిపారు. ఈ మేరకు జిల్లాల పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లుచేసింద న్నారు. మొత్తం 3,800కు పైగా పంచాయతీల్లో ఎన్నికలు జరగ నుండగా.. 3వేల పంచా యతీల్లో పోలింగ్ను నేరుగా వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిం చనున్నట్టు చెప్పా రు. బందోబస్తులో సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్, ఇతర స్పెషల్ పోలీస్ సిబ్బంది కూడా పాల్గొంటారని తెలిపారు.సాధారణ పోలింగ్ కేంద్రాలతో పాటు సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, కౌంటింగ్ పూర్తయ్యే వరకు సిబ్బంది పూర్తి స్థాయి విధుల్లో ఉంటారన్నారు. ఇప్పటి వరకు రూ.8.20 కోట్ల విలువ చేసే మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువుల స్వాధీనం చేసుకున్నట్టు డీజీపీ తెలిపారు. 54 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్పోస్టులు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు.



# మహావతార్‌లో దీపికా?

పరశురాముడి పౌరాణిక ఇతివృత్తం ఆధారంగా విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో 'మహావతార్' పేరుతో బాలీవుడ్‌లో ఓ చిత్రానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అమర్ కౌశిక్ దర్శకత్వం వహించే ఈ సినిమా ప్రస్తుతం పూర్వనిర్మాణ దశలో ఉంది. అధునాతన గ్రాఫిక్స్ హంగులతో భారీ వ్యయంతో ఈ చిత్రం తెరకెక్కనుంది. తాజాగా ఈ చిత్రంలో కథానాయికగా దీపికా పదుకోన్ నటించనున్నట్లు వార్తలొస్తున్నాయి. పరశురాముడి పాత్రకు ధీటుగా బలమైన భావోద్వేగాలతో కథానాయిక పాత్ర ఉంటుందని, దీనికి దీపికా పదుకోన్ స్థాయి తార మాత్రమే న్యాయం చేయగలదని మేకర్స్ భావిస్తున్నారట. ఈ నేపథ్యంలో ఇప్పటికే వారు దీపికా పదుకోన్‌తో చర్చలు జరిపారని, ఆమె సమ్మతిని తెలియజేయాల్సి ఉందని బాలీవుడ్‌లో వార్తలొస్తున్నాయి. ఈ పౌరాణిక చిత్రాన్ని తన కెరీర్‌లోనే చాలా ప్రత్యేకంగా భావిస్తున్నారట విక్కీ కౌశల్. పరశురాముడి పాత్ర కోసం సన్నద్ధతలో భాగంగా ఆయన మద్యం, మాంసాహారానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారట. జనవరిలో 'మహావతార్' చిత్రీకరణ మొదలుపెట్టి వచ్చే ఏడాది క్రిస్మస్ సందర్భంగా విడుదల చేయాలనే ప్రయత్నాల్లో మేకర్స్ ఉన్నారని తెలిసింది. ఈ చిత్రాన్ని 'స్త్రీ-2' ప్రొడ్యూసర్ దినేష్ విజన్ నిర్మించనున్నారు.

# వారణాసిలో యుగయుగాల చరిత్ర

## ఐదు అవతారాల్లో కనిపించనున్న మహేశ్




సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి కలయికలో రూపొందుతున్న పాన్ వరల్డ్ చిత్రం 'వారణాసి' మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇండియన్ సినిమా చరిత్రలోనే రికార్డు స్థాయి బ్జడెట్‌తో నిర్మాణం జరుపుకుంటున్న ఈ ప్రాజెక్ట్‌ను గ్లోబల్ ఆడియెన్స్‌కు చేరవేయాలనే లక్ష్యంతో రాజమౌళి ప్రతి ప్రమోషన్‌ను అత్యున్నత స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇక ఇదిలా ఉంటే వారణాసికి సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరల్‌గా మారింది. చిత్రంలో మహేష్ ఏకంగా ఐదు అవతారాల్లో కనిపించబోతున్నాడని అంటున్నారు. సినిమాలో చాలా యుగాలు చూపించబోతున్న నేపథ్యంలో యుగానికి ఓ అవతారంలో మహేష్ కనిపిస్తాడా అని ముచ్చటించుకుంటున్నారు. గెటప్స్ ఏంటో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే . రాజమౌళి అయితే వీటిని ఇప్పట్లో రివీల్ చేసే అవకాశం అసలు లేదు. వారణాసిలో మహేష్ రెండు లుక్స్ లో కనిపించబోతున్నారనే క్లారిటీ ఇప్పటికే ఉంది. రుద్ర అనే పాత్రతో పాటు రాముడిగా కనిపించి మహేష్ అలరించనున్నాడు. ఇదే క్రమంలో తాజాగా సోషల్ మీడియాలో వెలుగుచూసిన కొన్ని ఫోటోలు భారీ హంగామా సృష్టించాయి. లాస్ వెగాస్‌లోని ప్రపంచ ప్రసిద్ధ స్పియర్ బాల్‌పై 'వారణాసి' గ్లింప్స్ ప్రదర్శించారన్న న్యూస్ విపరీతంగా వైరల్ అయింది. స్పియర్ బాల్‌పై మహేష్ బాబు విజువల్స్ తిరుగుతున్నట్లు కనిపించే ఆ ఫోటోలు నెట్టింట్లో వేగంగా స్ప్రెడ్ కావడంతో అందరు నిజమేనని నమ్మారు. కాని వాస్తవానికి అవి అసలు నిజం కావని తర్వాత తేలింది. ఆ ఫుటేజ్, ఫోటోలు అన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించినవి మాత్రమే అని పరిశీలనలో బయటపడింది. దీంతో చాలామంది అభిమానులు, నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే స్పియర్ బాల్‌పై ప్రమోషన్ చేయడం అసాధ్యమేమి కాదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ బ్రాండ్లు, సినిమాలు అక్కడ తమ కంటెంట్‌ను ప్రదర్శిస్తున్న దృష్ట్యా, సరైన మొత్తాన్ని చెల్లిస్తే 'వారణాసి' టీమ్ కూడా భవిష్యత్తులో అలాంటి గ్లోబల్ ప్రమోషన్ చేయవచ్చని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.

# సినిమా నిర్మాణం ఎవిరి ఇష్టం వారిదే

## అన్నగారు ప్రచార కార్యక్రమంలో కార్తీ

సినిమాను తెరకెక్కించడంలో ఎలాంటి రూల్స్ లేవని నటుడు కార్తి అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అన్నగారు వస్తారు' నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించగా, డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా కార్తి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సినిమాను ఇలానే తీయాలి అని రూల్స్ ఉండవు. మనకు నచ్చినట్లు ప్రేక్షకులకు నచ్చేవిధంగా తెరకెక్కించవచ్చు. ఈ విషయంలో ఎవరి వ్యక్తిగత నిర్ణయం వారిది. ఎవరికి నచ్చినట్లు వాళ్లు రూపొందిస్తారు. ఈ విషయంలో ఎవరూ ఎవరికీ నేర్పించలేరు. మనం చిన్నప్పటి నుంచి చూసిన సినిమాల ప్రభావం మనపై ఎక్కువగా ఉంటుంది. మంచి చిత్రాలు రూపొందిస్తే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరణ చూపిస్తారు. 'అన్నగారు వస్తారు'లో మంచి ఫైటింగ్ సీన్స్ ఉన్నాయి. అవి సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని చెప్పారు. ఇక తాను ఇండస్ట్రీక్రి రావడానికి ముందు అమెరికాలో వర్క్ చేసినట్లు కార్తి తెలిపారు. 'నేను అమెరికాలో మూడు సంవత్సరాలు చదువుకున్నాను. అక్కడ పార్ట్‌టైమ్ ఉద్యోగం చేసి ఇక్కడకు వచ్చాను. నేను చదువు మానేసి సినిమాల్లోకి వెళ్తాను అని చెప్పగానే అక్కడి వాళ్లందరూ షాక్ అయ్యారు. నువ్వు ఇంత మంచి స్టూడెంట్‌వి సినిమాల్లోకి ఎందుకు వెళ్లడం అన్నారు. ఆ రంగానికి వెళ్లకు కెరీర్ మొత్తం పాడైపోతుంది అన్నారు. నేను ఇండస్ట్రీక్రి రావడానికి మా కుటుంబం చాలా సపోర్ట్ చేసింది' అని వెల్లడించారు.



# ఉప్పెన తర్వాత వరుస ఫ్లాపులు..

## ఆ టార్చర్‌తో సినిమాలు వదిలేయాలని అనుకున్న కృతి

'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లో సంచలన ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి ఒక్కసారిగా స్టార్ రేంజ్‌ను అందుకుంది. బుచ్చిబాబు దర్శకత్వంలో వచ్చిన ప్యూర్ లవ్ ఎమోషనల్ డ్రామా దేశవ్యాప్తంగా హిట్ అవడంతో కృతి ఒక్క సినిమాతోనే 100 కోట్ల గ్రాస్ అందుకున్న అరుదైన హీరోయిన్‌గా మారింది. దీంతో టాలీవుడ్‌లో ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. అయితే%ౌ% ఉప్పెన స్థాయిలో ఆ తరువాతి సినిమాలు ఏదీ సక్సెస్ కాలేదు. 'ది వారియర్', 'మాచర్ల నియోజకవర్గం', 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి', ఇలా వచ్చిన చాలా చిత్రాలు బాక్సాఫీస్ వద్ద విఫలం కావడంతో కృతి శెట్టిపై ట్రోలింగ్ తీవ్రంగా పెరిగింది. సోషల్ మీడియాలో 'ఐరన్ లెగ్', 'ఫ్లాప్ రాణి' వంటి ట్యాగులు తగిలించడంతో ఆమె మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురైనట్లు తెలిపింది. ప్రస్తుతం కార్తీ హీరోగా నటించిన 'వా వాతియార్' (%ఖు ఖుఝ్ష్రఅఖుుతీ%) సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న కృతి, ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్‌లో ఎదుర్కొన్న కష్టాలను పంచుకుంది. నటనకి చాలా భావోద్వేగ శక్తి అవసరం. మనం ఎంత కష్టపడినా%ౌ% ఎలాంటి కారణం లేకుండా వచ్చే ద్వేషం, విమర్శలు భరించలేనివి. ఉప్పెన తర్వాత వచ్చిన ట్రోల్స్ వల్ల నేను తీవ్రంగా బాధపడ్డాను. ఒక దశలో 'నటననే ఆపేయాలా? అనిపించింది అని కృతి శెట్టి పేర్కొంది. అలాగే ఆమె తన ఆరోగ్యంపై ఆ సమయంలో పడిన ప్రభావాన్ని కూడా వెల్లడించింది. స్ట్రెస్ వల్ల జుట్టు రాలిపోవడం, చర్మ సమస్యలు వచ్చాయి. మా అమ్మానాన్నలూ భయపడ్డారు. చేయడం ఇష్టం లేకపోతే వదిలేయి అని చెప్పారు. కానీ ఉప్పెన నుంచి వచ్చిన ప్రేమ నన్ను నిలబెట్టింది అంటూ కృతి చెప్పిన ఈ భావోద్వేగ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అనేక మంది నెటిజన్లు ఆమెను ధైర్యంగా నిలిచిందని ప్రశంసిస్తున్నారు. డౌన్‌ఫేజ్‌ను దాటుకున్న కృతి శెట్టి ఇప్పుడు మళ్లీ బలమైన ప్రాజెక్టులు చేసేందుకు సిద్ధమవుతోంది. కార్తీ నటించి వా వాతియర్ డిసెంబర్ 12న విడుదలకానుండగా, ప్రదీప్ రంగనాథన్ హీరో, విగ్నేష్ శివన్ దర్శకత్వంలో రూపొందుతుంది. ఈ రెండు సినిమాలు కృతికి కంబ్యాక్‌గా మారతాయని అభిమానులు ఆశిస్తున్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

తొవ్వ
జనరల్ న్యూస్
గురువారం,11-12-2025

# మా బిడ్డని బారీ మెజారిటీతో గెలిపించండి

## బొజ్జన్నపేట పేటలో మాజీ మంత్రి ఎర్ర బెల్లి ఎన్నికల ప్రచారం

**తొవ్వ, నర్సింహులపేట, డిశంబర్. 09**



మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి బియ్యాల నళిని -సోమేశ్వర్ రావు కోడలు పల్లెల పావని గెలుపుకోసం బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, డోర్నకల్ మాజీ శశానసభ్యులు డి ఎస్ రెడ్యానాయక్ లు ఒకే రోజు వేరు వేరు సమయాల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా దయాకర్ రావు మాట్లాడుతూ... మా బిడ్డని బారీ మెజారిటీతో



గెలిపించండి గ్రామానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది... వచ్చే ప్రభుత్వం మాదే నేను మీ గ్రామాన్ని దత్తత తీసుకుంటా.... బారీ మెజారిటీ తో మా బిడ్డని గెలిపించుకోండి అని అన్నారు. డోర్నకల్ మాజీ శశానసభ్యులు రెడ్యానాయక్ మాట్లాడుతూ... బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఉన్నత చదువులు చదువుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యం తో ముందుకు వచ్చింది. ఆమెను మీరంతా బారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందుతుంది. ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ ఎక్కడో సూర్యాపేటలో వుంటూ ఎప్పుడో ఒకసారి వచ్చి ముఖం చూపించి పోతుంటాడు. బెల్లం, ఇసుక లాంటి అక్రమ వ్యాపారాలు చేసేవారిని ప్రోత్సహిస్తూ... వారినుండి నెల నెల కమిషన్ లు తీసుకుంటూ కనీసం గ్రామాల్లో ప్రజలను పట్టించుకోవడములేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా కొరత సృష్టించింది. కూలీలకు నెలకు వెయ్యి రూపాయలు ఇస్తానని నేటికీ ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఆడపిల్ల పెండ్లి కి కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి షాదీ ముభారఖ్ పథకాలు ప్రవేశపెట్టి లక్షా పదహారు రూపాయలు ఇస్తుంటే మా ప్రభుత్వం వచ్చిన వెంటనే తులం బంగారం కూడా కలిపి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఊసే లేదు. కాంగ్రెస్ వాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దు... ఇప్పటికే నమ్మి మోసపోయారు. ఇప్పటికైనా తెలుసుకొని బి ఆర్ ఎస్ పార్టీ తరుపున సర్పంచ్ బరిలో వున్న పల్లెల పావని ఉంగరం గుర్తుకు ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

## ఇంటింటికీ తిరిగి బొట్టు పెట్టి ఓట్లు అడుగుతున్న రూప్లా తండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి

**తొవ్వ, నర్సింహులపేట, డిశంబర్. 09**



మండలంలోని రూప్లా తండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గుగులోతు లచ్చు నాయక్ తన భార్యతో పాటు సుమారు యాభై మంది కార్యకర్తలతో ఎర్ర శక్రు తండా, హున్య తండాలలో ఇంటింటికి తిరిగి కుంకుమ బొట్టు పెడుతూ తమకు కేటాయించిన ఉంగరం గుర్తు చూపిస్తూ ఓట్లు వేసి ఆశీర్వదించండి అని అభ్యర్తించారు. ఈ ప్రచారంలో జాటోతు నాగేష్, గుగులోతు వీరన్న, గుగులోతు లాలు తదితరులు వున్నారు

## ఇస్కిల్ల లో కాంగ్రెస్ అభ్యర్థి చందన వెంకటరెడ్డి విస్తృత ప్రచారం

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధిబీ డిసెంబర్ 10**



ఇస్కిల్ల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్ల చందన వెంకటరెడ్డి బుధవారం నాడు 8వ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి ఆశీర్వాదం కోరారు.తనను సర్పంచ్‌గా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. "మహిళలకు, యువతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా కృషి చేస్తాను. అభివృద్ధికి ఒక అవకాశం ఇవ్వండి," అని ఆమె ఓటర్లను కోరారు.

## రామన్నపేట అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం

### . మిర్యాల మల్లేష్ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి : డిసెంబర్ 10**



రామన్నపేట మండల కేంద్రంలోని 6,7,8 వ వార్డులలో ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మిర్యాల మల్లేశం.ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ తనను గెలిపిస్తే రామన్నపేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయించి ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకం నిజమైన పేదవాడికి అందే విధంగా చూస్తా, ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్లు పూర్తిస్థాయిలో ఉండే విధంగా చేస్తానని,నీటి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, తాను గతంలో వార్డు సభ్యునిగా ఉన్నందున గ్రామంలోని ప్రతి వార్డు లో గల సమస్యలు తన దృష్టిలో వున్నాయని, వాటిని పరిష్కరించే విధంగా ఒక నిర్ధిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తానని,రామన్నపేటను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి:డిసెంబర్ 10**

రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని 1,2,3 వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించిన సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గరికె సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోదాస్ పృథ్వీరాజ్ వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, సింగరాజు యశ్వంత్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, బాలగోని మల్లయ్య, వీరమల్ల వెంకటయ్య, ఊట్కూరి భగవంతు, గంగాపురం యాదయ్య, సిహెచ్ మల్లేష్, వుట్కూరి కృష్ణ, రమేష్, ఐలాపురం నరసింహ, ఊటుకూరు శంకర్, పల్లె మల్లేష్, గంగాపురం నవీన్, ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ లో పలువురు బహిష్కరణ

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి,మండలపార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు.

**ఖానాపూర్, డిసెంబర్ 10, ప్రతినిధి:**

ఖానాపూర్ మండలంబుధరావుపేట కు చెందిన పల్స రమేష్, పల్స అనిత లతోపాటుబోటిమీదితండా గ్రామానికి చెందిన భూక్య రాము కాంగ్రెస్పార్టీవ్యతిరేకకార్యకలాపాలకుపాల్పడుతున్నందున కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్టు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిష్కరించిన పల్స రమేష్, పల్స అనిత, భూక్య రాము లకు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని అన్నారు.అంతేకాకుండా.ఎంతటి వారైనా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి మాత్రమే పనిచేయాలని,ఎవరికివారి ఏకపక్ష నిర్ణయాలు, పార్టీ వ్యతిరేక విధానాలు మానుకోవాలని అన్నారు.ఏదిఏమైనా పార్టీ నిర్ణయాన్నీ వ్యతిరేకించేవారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి ఎమ్మెల్యే మాధవరెడ్డి కానుకగా ఇవ్వాలని అన్నారు. ఈ క్రమంలో కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు.

# గంపల రామచంద్రారెడ్డి గెలుపు ఊరి అభివృద్ధికి మలుపు

### . నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం

**యాదాద్రి జిల్లాబీ రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :డిసెంబర్ 10**




గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రామన్నపేట మండలం బోగారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గంపల రామచంద్రారెడ్డి మరియు వార్డు సభ్యులకు మద్దతుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బోగారం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి,భారీ జన సమూహంతో ర్యాలీ నిర్వహించిన అనంతరం వారు ప్రసంగిస్తూ గంపల రామచంద్రారెడ్డి గెలుపు గ్రామాభివృద్ధికి మలుపని,కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలు చూసి ప్రజలు సంతోషపడుతున్నారని,రాష్ట్రంలో ఏ పార్టీ అయితే అధికారంలో ఉంటుందో ఆ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని,ఈ గ్రామానికి 50 ఇందిరమ్మ ఇండ్లు కాదు 60 వరకు ఇవ్వడానికి నేను సిద్ధపడ్డానని,ఊరు అభివృద్ధి చెందాలంటే గంపల రామచంద్రారెడ్డి గారికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,గ్రామశాఖ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా..

## ఇంద్రపాలనగరం సర్పంచ్ అభ్యర్థి పూస బాల నరసింహ

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :డిసెంబర్ 10



రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పూస బాల నరసింహ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో సుమారు 3000 ఎకరాల వరి పంట పండుతుంది అట్టి ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి సుమారు పది ఎకరాల భూమిని కేటాయిస్తానని,చిన్న కారు రైతులకు ప్రైవేట్ ఫండ్ ఏర్పాటుచేసి దున్నకాల సమయంలో నాట్ల సమయంలో వడ్డీ లేని రుణాలను ఇవ్వడం జరుగుతుందని,గ్రామంలో ప్రతి గల్లీకి సిసి రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేస్తానని,గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేస్తానని,గ్రామంలో వీధిలైట్ల సమస్య లేకుండా చూస్తానని, ప్రధాన రోడ్డు స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో 20 ఫీట్ల రోడ్డు సిసి రోడ్డు ఒక కోటి 20 లక్షలతో ఏర్పాటు చేస్తానని,రోడ్డుకు ఇరువైపులా ప్రధాన కూడళ్లలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తానని,గత ప్రభుత్వం గ్రామంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని తనకు అవకాశం కల్పిస్తే సుమారు 55 సంవత్సరాల క్రితం నిర్మించిన గ్రామపంచాయతీని స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో నూతన బిల్డింగును నిర్మించి ఒక మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలిపారు.కన్నతల్లి లాంటి గ్రామం రుణం తీర్చుకోవడానికి ఒక్క అవకాశం కల్పించాలని కోరారు.

## స్థానిక ఎన్నికల్లో గౌడ కులస్తులను గెలిపించాలి

### మోకు దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు అనంతుల రమేష్ గౌడ్

తొవ్వ, హనుమకొండ, డిసెంబర్ 10



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాజకీయాలకు అతీతంగా సర్పంచ్, వార్డు మెంబర్లను తమ విలువైన ఓటు వేసి గెలిపించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. గౌడ జేఏసీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు రాజకీయంగా ఎదగడానికి, రాజ్యాధికారం చేపట్టడానికి గ్రామ స్థాయి నుండి పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు.బీసీ జనాభా లో మెజారిటీగా ఉన్న గౌడ కులస్తులు రాజకీయంగా ఇతర కులస్తుల కంటే వెనుకంజలో ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకులంకు చెందిన మాయ మాటలకు తలోగ్గి ఐక్యంగా ఉండక ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాలేకపోతున్నారని పేర్కొన్నారు. జెండాలను ప్రక్కన పెట్టి ఐక్యత అనే ఎజెండాతో ముందుకు పోవాలని, గౌడ అభ్యర్థులను అధిక స్థాయిలో సర్పంచ్, వార్డు మెంబెర్లుగా గెలిపించి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పౌరుశాన్ని చూపాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చలమళ్ళ సత్యనారాయణ గౌడ్, నాళం సంపత్ గౌడ్, మదూరి సోమయ్య గౌడ్,మోడెం యాదగిరి గౌడ్,శ్రీనివాస్ గౌడ్, జనార్ధన్ గౌడ్,రమేష్ గౌడ్, రంజిత్ గౌడ్, రవి గౌడ్, రాందాస్ గౌడ్, రాజు గౌడ్, అశ్విన్ గౌడ్,శ్యామ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

TGTEL/25/A0977
తొవ్వ
జిల్లా వార్తలు
గురువారం11-12-2025

## జిపి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన మానుకోట

## జిల్లా ఎస్పీ డా.శభాష్

### గొడవలు అల్లర్లు కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### విజయోత్సవ ర్యాలీలకు ఎటువంటి అనుమతులు లేవు

**కేసముద్రం,డిసెంబర్10,తొవ్వ:కేసముద్రం**





మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్ సందర్శించారు.నేటి ఎన్నికల నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించి, అధికారులు సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల వద్ద 163 సెక్షన్ బిఎన్ఎస్ఎస్ అమల్లో ఉంటుందని,100 నుండి 200 మీటర్ల పరిధిలో ప్రత్యేక నిబంధనలు ఉండటంతో ప్రజలు అనవసరంగా గుమిగూడకూడదని తెలిపారు.పోలింగ్ కేంద్రాల లో ఏ ల సెల్ఫోన్లు,వాటర్ బాటిల్లు,ఇంకు బాటిల్లు, ఆయుధాలు,పెన్నులు వంటి వస్తువులకు అనుమతి ఉండదని స్పష్టంచేశారు.క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలని ఓటర్లను కోరారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని, ఓటర్లు తప్పనిసరిగా తమ ఐడి కార్డులు తీసుకురావాలని సూచించారు.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ప్రచారం ముగిసిన నేపథ్యంలో బయట వ్యక్తులు గ్రామాల్లో ఉండకూడదని తెలిపారు. ఏవైనా అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. గొడవలు,అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని అన్నారు.ప్రజల్లో భరోసా కల్పిస్తు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి కావడానికి పోలీసులు కఠినంగా విధులను నిర్వర్తిస్తున్నారని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భనలో ఎస్పీతోపాటు డీఎస్పీ తిరుపతిరావు,సిఐ సత్యనారాయణ, సంక్రాంతి కిరణ్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: డిసెంబర్ 10




రామన్నపేట మండలంలో నీర్నేముల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రామ్ శివకుమార్ సునీత దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయనను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు



మహబూబాబాద్ జిల్లా కురవి మండలలోని గుండ్రాతిమడుగు లో గ్రామపంచాయతి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న **మాజీమంత్రి సత్యవతిరాథోడ్..**

## క్రిస్మస్ వేడుకలకు అధిక నిధులు మంజూరు చేసిన సీఎం కు ధన్యవాదములు



యాదాద్రి జిల్లాబీ భువనగిరి : తొవ్వ ప్రతినిధిబీ డిసెంబర్ 10

తెలంగాణ రాష్ట్రంలోని క్రైస్తవులు అత్యంత వైభవంగా జరుపుకునే క్రిస్మస్ పండుగకు అధిక నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని జిల్లా అధ్యక్షులు పాస్టర్ జాన్ జహంగీర్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని 7 వేల చర్చిలకు, 21 కోట్ల రూపాయల నిధులు కేటాయించి, క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకొనే విధంగా ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మరియు తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ దీపక్ జాన్ లకు యాదాద్రి భువనగిరి జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సౌదర, సోదరీమణులు పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని జహంగీర్ తెలిపారు. తెలంగాణ లోని ఒక్కోక్క చర్చికి రంగులు వేయుటకు మరియు విద్యుత్ దీపాలంకరణకు 30వేల రూపాయల చొప్పున కేటాయించి, క్రిస్మస్ విందుకు రాష్ట్ర వ్యాప్తంగా 4 కోట్ల రూపాయల కోట్ల నిధులు మంజూరు చేసి, క్రిస్మస్ 2025 వేడుకలను రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ఆదేశించారని ఆయన అన్నారు . ఈ అవకాశాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాలోని చర్చి లో బాధ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. చర్చి కమిటీ లెటర్ ప్యాడ్ మీద, బ్యాంకు అకౌంట్ ను జతపరచి ఈనెల 12 లోగా జిల్లా కలెక్టర్ కు లేదా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు (1) 040- 29801130, (2) 040- 23391067 పోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## బి ఆర్ ఎస్ కి ఓటేస్తే మురికి కాలువలో వేసినట్టే

### ఆదర్శ గ్రామం ఖానాపురంను కాంగ్రెస్ కంచుకోటగా చాటుదాం

### మైపాషా ను గెలిపించండి మీరు వద్దన్నా మీ గ్రామాన్ని తీర్చిదిద్దుతాడు ...

### ఖానాపురం గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ..




తొవ్వ ,ప్రతినిధి డిసెంబర్ 09:

ఆదర్శ గ్రామం ఖానాపురంను కాంగ్రెస్ కంచుకోటగా చాటలని మై పాషా ఉన్నత విలువలతో రాజకీయాలు చేసేవాడని గ్రామా అభివృద్ధికి ప్రజల సహకారం కావాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు , బుధవారం గ్రామా పంచాయతీ ఎన్నికల ప్రచారం లో భాగంగా తొర్రురు



మండలం ఖానాపురంలో ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు..గ్రామా ప్రజలను పలకరిస్తూ ముందుకు సాగారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 10 ఏండ్ల బి ఆర్ ఎస్ పాలనా లో చేయని అభివృద్ధి కేవలం 2 ఏండ్ల కాంగ్రెస్ లో చేసి చూపించమని మండలంలోనే ఖానాపురం పైలెట్ గ్రామం గా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను ఎంపిక చేశామని అన్నారు ,ఖానాపురం గ్రామానికి ఏ పని కావాలన్న వెంటనే మంజూరుచేస్తామన్నారు , బి ఆర్ ఎస్ ధన బలం తో పోటీచేస్తుందని వారి ధన బలం ముందు ప్రజా బలం వున్నా మై పాషా భారీ మెజార్టీ తో గెలిపించాలని ,బి ఆర్ ఎస్ కు ఓటేస్తే అది మురుగు కాలువలో వేసినట్టే అని ఎమ్మెల్యే అన్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోమేశ్వర్ రావు ఖానాపురం గ్రామపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా..

### గ్రామా ప్రజలు అందరం రాములు నే బలపరుస్తున్నాం

## గురిమెళ్ళ సర్పంచ్ అభ్యర్థి వజ్జ రాములు

**తొవ్వ , బయ్యారం ప్రతినిది ,డిసెంబర్ 04:**

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నాఅని గొరిమిళ్ళ ప్రజలు ముఖ్యంగా యూత్ నాయకులు తనను కావాలని గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి గా బలపరిచారని వజ్జ రాములు అన్నారు. బుధవారం గ్రామా ప్రజలతో ఇంటింటి ప్రచారం నిర్వహించి సర్పంచ్ గా గెలిపిస్తే సైడ్ డ్రైనేజ్ కాలువలు నిర్మిస్తామని , కొత్తగుంపు వీధి లైట్ల ఏర్పాటు , గొటిమిళ్ల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం , ఇండ్లు లేని వారికి గుర్తించి ఎమ్మెల్యే మాట్లాడి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపిస్తానని





,బతుకమ్మ ఘాట్ వరకు రోడ్డు నిర్మాణం వైకుంఠ ధామం రోడ్ ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చారు ,గత ప్రభుత్వం గ్రామంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని తనకు అవకాశం కల్పిస్తే గ్రామపంచాయతీని స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య సహకారంతో నూతన బిల్డింగును ఒక మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలిపారు.కన్నతల్లి లాంటి గ్రామం రుణం తీర్చుకోవడానికి ఒక్క అవకాశం కల్పించాలని కోరారు.

## వాడపెల్లి వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యుడిగా

### కొండపల్లి రామచందర్ రావు నియామకం..



తొవ్వ ,ప్రతినిధి ,డిసెంబర్ 10:

మహబూబాబాద్ పార్లమెంట్ పార్టీ కన్వీనర్ కొండపల్లి రామచందర్ రావు ను పార్టీ కన్వీనర్ కొండపల్లి రామచందర్ రావు నియామకంచేశారు తనకు అవకాశం కల్పించిన తెలుగుదేశంపార్టీ జాతీయఅద్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రదానకార్యదర్శి విద్య,ఐటిశాఖామంత్రి నారా లోకేశ్, ఎన్టీఆర్ ట్రస్టు చైర్మన్ నారా భవనేశ్వరి, పోలిట్ బ్యూరోసభ్యులు శ్రీ బక్క నర్సింహాలు,అరవింద్ కుమార్ గౌడ్, టిటిడి బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి లకు ప్రత్యేకదన్యవాదములు తెలిపారు



మొదటి విడత ఎన్నికలు షురూ